సర్కారు బడుల్లో సౌకర్యాల కల్పన

- ముషీరాబాద్ పరిధిలో అమ్మ ఆదర్శ పాఠశాల పథకానికి 22 పాఠశాలలు ఎంపిక
- రూ. 1.6 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

ముషీరాబాద్, జూన్ 4 : సర్కారు బడుల్లో సౌకర్యాల కల్పనకు విద్యాశాఖ అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టారు. విద్యా సంవత్సరం మొదలయ్యే నాటికి ముషీరాబాద్ మండలం పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసిన అధికారులు ఆ దిశగా పనులు చేపడుతున్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల పేరిట సౌకర్యాల కల్పనకు శ్రీకారం..

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మన బస్తీ మన బడి కథకం ద్వారా పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించగా ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల పేరిట సర్కారు బడుల్లో మెరుగైన సౌకర్యాల కల్పనకు శ్రీకారం చుట్టింది.

22 పాఠశాలల ఎంపిక..

ఇందులో భాగంగా ముషీరాబాద్ మండలం పరిధిలోని ఎంపిక చేసిన పాఠశాలల్లో అవసరమైన వసతులు కల్పించే పనులు చేపడుతున్నారు. ముషీరాబాద్ మండలం పరిధిలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ప్రత్యేక అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

మండల పరిధిలోని 22 ప్రభుత్వ పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ఎంపిక చేశారు. ఐదు ఉన్నత పాఠశాలలు, 17 ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు, అధ్యాపకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం రూ. 1.6 కోట్ల నిధులు కేటాయించింది. ఇందులో భాగంగా తొలుత ఒక్కో పాఠశాలకు రూ రూ.40 వేల చొప్పున విడుదల చేసిన అధికారులు బడుల్లో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారు. ముఖ్యంగా విద్యుత్, తాగునీరు, మూత్రశాలలు, బెంచీలు వంటి సౌకర్యాలు కల్పించే పనులను చేపడుతున్నారు.

అడిక్‌మెట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన నీటి కుళాయి

మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం..

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఇందుకోసం అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం ద్వారా ఎంపిక చేసిన 22 పాఠశాలల్లో వసతుల కల్పన కొనసాగుతున్నది. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి అన్ని ఏర్పాట్లు చేస్తాం. ఇంజినీరింగ్ విభాగం అధికారుల సమన్వయంతో పనులు చేపడుతున్నాం.

– చిరంజీవి, డిప్యూటీ డీఈఓ, ముషీరాబాద్

అసద్‌కు అభినందనలు

హైదరాబాద్ పార్లమెంట్ నుంచి అసదుద్దీన్ ఒవైసీ విజయం సాధించడంతో మజ్లిస్ ఎమ్మెల్యేలు, నాయకులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అసద్ సోదరుడు, చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ఆలింగనం చేసుకున్నారు. - అబిడ్స్

ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోదీ ప్రధాని

అంబర్‌పేట, జూన్ 4 : ముచ్చటగా మూడోసారి నరేంద్రమోదీ ప్రధాని అవుతున్నారని, లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడం, తెలంగాణలో ఎనిమిది స్థానాల్లో గెలవడంపై ఆ పార్టీ నాయకులు మంగళవారం అంబర్‌పేట శ్రీరమణ చౌరస్తాలో సంబురాలు జరుపుకున్నారు. సికింద్రాబాద్ ఎంపీగా రెండోసారి జి.కిషన్‌రెడ్డి గెలవడంపై ఆనందం వ్యక్తం చేస్తూ పటాకులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రంగంపల్లి రాజు, సి.శ్రీనివాస్‌ముదిరాజ్, కెంచె చంద్రశేఖర్, ఈ.ఎస్.ధనుంజయ, చుక్క జగన్, ఎన్. దత్తు, యువమోర్చా నాయకులు నాగరాజుచారి, రోహిత్‌రాజ్‌గౌడ్, పృథ్వీగౌడ్, యేడెల్లి బాలు, మహిళా మోర్చా నాయకులు కవిత, సునంద, సునీత, లక్ష్మి పాల్గొన్నారు.

బీజేపీ సంబురాలు..

పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ అత్యధిక స్థానాలలో విజయం సాధించడంతో నాంపల్లిలోని రాష్ట్ర బీజేపీ కార్యాలయం వద్ద సంబురాలు నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు డి. గోపాల్‌జీ, దాసరి చంద్రశేఖర్ మిఠాయిలు తినిపించుకుని సంబురాలు చేసుకున్నారు.

- అబిడ్స్

హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి మజ్లిస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన అసదుద్దీన్ ఒవైసీకి ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి.

- అబిడ్స్ / సుల్తాన్‌బజార్



హైదరాబాద్ ఎంపీగా గెలుపొందిన అసదుద్దీన్ ఒవైసీకి అభినందనలు తెలుపుతున్న నాంపల్లి నియోజకవర్గం ఎంఐఎం నాయకులు

అసదుద్దీన్ ఒవైసీ ఐదోసారి గెలుపొందడంతో కార్యకర్తలతో కలిసి సంబురాలు జరుపుకుంటున్న కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్ మొయినుద్దీన్

- మెహిదీపట్నం

టీడీపీ సంబురాలు

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడంతో హైదరాబాద్‌లో టీడీపీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. టీడీపీ నాయకులు కేడీ దినేశ్‌తో పాటు పలువురు నాయకులు సంబరాలలో పాల్గొన్నారు.

- అబిడ్స్

కార్వాన్‌లో సంబురాలు జరుపుకుంటున్న టీడీపీ తెలంగాణ అధికార ప్రతినిధి బుడిగె అనూప్‌కుమార్, సురేందర్‌సింగ్

మెహిదీపట్నం : టీడీపీ గెలుపుతో ఆనంద పరవశంలో అరవిందకుమార్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు

ఏవీ కళాశాల వద్ద పోలీసుల భారీ బందోబస్తు

ఏవీ కళాశాలలో ఓట్లను లెక్కిస్తున్న సిబ్బంది

కళాశాల గేటు వద్ద పోలీసుల బందోబస్తులో దోమలగూడ ఇన్‌స్పెక్టర్ దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

కవాడిగూడ, జూన్ 4: సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో భాగంగా మంగళవారం దోమలగూడలోని ఏవీ కళాశాలలో జరిగిన ఓట్ల లెక్కింపులో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి జి. కిషన్ రెడ్డి 27,681 ఓట్ల మెజారిటీ లభించింది. ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ (ఏఆర్ఓ) లక్ష్మీనారాయణ నేతృత్వంలో ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమయిన ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో సాయంత్రం 3-30 గంటల వరకు కొసాగింది. ఏఆర్ఓ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ముషీరాబాద్ నియోజక వర్గంలో మొత్తం 3లక్షల 7 వేల 556 ఓటర్లు ఉండగా ఇందులో 1 లక్షా 51 వేల 193 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరితో పాటు నలుగురు బ్యాలెట్ ఓటర్లు, 1462 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏవీ కళాశాలలో ఓట్ల లెక్కింపు కోసం 14 టేబుళ్లపై 20 రౌండ్లతో ఓట్లను లెక్కించారు. ఈ లెక్కింపులో బీజేపీ అభ్యర్థి జి. కిషన్ రెడ్డికి 20 రౌండ్లలో 77,116 ఓట్లు లభించాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన దానం నాగేందర్‌కు 49, 435 ఓట్లు పోలయ్యాయి. బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన టి. పద్మారావు గౌడ్‌కు 21, 444 ఓట్లు లభించాయి.

అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా

దోమలగూడలోని ఏవీ కళాశాలలో పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తును నిర్వహించారు. చిక్కడపల్లి ఏసీపీ, నోడల్ అధికారి రమేశ్, గాంధీనగర్ మొగులయ్య, ఇన్‌స్పెక్టర్‌లు దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డీఐ వరప్రసాద్ నేతృత్వంలో భారీ బందోబస్తును నిర్వహించారు. ఎస్ఐలు శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు రెడ్డి, సిబ్బంది కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.

అలరిస్తున్న ఇన్‌ఫాంట్ హ్యాండ్లూమ్ హాండీక్రాఫ్ట్ ఎగ్జిబిషన్

మెహిదీపట్నం, జూన్ 4 : వేసవి సాయంత్రం వేళల్లో ప్రజలు ఆహ్లాదాన్ని పొందడానికి తమ ప్రాంతంలో చూడదగిన ప్రదేశాలకు వెళ్తుంటారు. కొందరు ఎంటర్‌టైన్‌మెంట్ అందించే ప్రాంతాలకు వెళ్లాలని అనుకుంటారు. అలాంటి వారి కోసం కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ సంగం సమీపంలో ఇన్‌ఫాంట్ హ్యాండ్లూమ్ హాండీక్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటు అయ్యింది.

ఆకర్షణీయంగా.. ఆకట్టుకునేలా..

ఆకర్షణీయంగా రూపొందించిన ఎగ్జిబిషన్ సందర్శకులను ఆకట్టుకుంటున్నది. అమెరికాలోని వైట్‌హౌస్ నమూనాతో రూపొందించిన ఈ ఎగ్జిబిషన్‌లోని జాయింట్ వీల్ ప్రజలకు ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తున్నది. ఆలోచింప చేసే విధంగా ప్రదర్శనలు ఏర్పాటుతో పాటు .. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత మన సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రాబ్సన్ తెలిపారు. సందర్శకులకు పోటీలను నిర్వహించి బహుమతులు ఇస్తున్నామని పేర్కొన్నారు.

రైలెక్కుతుండగా జారిపడి యువకుడు మృతి

కాచిగూడ, జూన్ 4: రైలెక్కుతుండగా జారిపడి యువకుడు మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వేస్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపిన వివరాల ప్రకారం.. సిద్ధిపేటలోని వర్గల్ ప్రాంతానికి చెందిన కె.సంజీవ డెలివరీబాయ్. సీతాఫల్‌మండీ రైల్వేస్టేషన్‌లో ఫలక్‌నుమా-సికింద్రాబాద్ ఎంఎంటీఎస్ రైలు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారిపడి సంజీవ అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

ఇంటి ఎదుట పార్కింగ్ చేసిన వాహనం మాయం

కాచిగూడ, జూన్ 4: ఇంటి ఎదుట పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనం మాయమైన ఘటన కాచిగూడ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..మోతీలాల్ నెహ్రూనగర్‌కు చెందిన బాలరాంచౌదరి ప్రైవేటు ఉద్యోగి. 1వ తేదీ రాత్రి ఇంటి ఎదుట ఏపీ 11 ఏజే 3530 నంబర్ అక్టీవాను పార్కింగ్ చేశాడు. మరుసటి రోజు చూసేసరికి కనబడలేదు. మంగళవారం కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో అతను ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

అంబర్‌పేటలో కిషన్‌రెడ్డి హవా

అంబర్‌పేట, జూన్ 4 : సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో అంబర్‌పేట అసెంబ్లీ సెగ్మెంట్‌లో బీజేపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి హవా కొనసాగింది. బర్కత్‌పురలోని రెడ్డి మహిళా కళాశాలలో జరిగిన అంబర్‌పేట అసెంబ్లీ ఓట్ల లెక్కింపులో మొదటి రౌండ్ నుంచి చివరి రౌండ్ వరకు కిషన్‌రెడ్డినే ఆధిక్యత కనబరిచారు. మొత్తం 17 రౌండ్లు ఉండగా 14 రౌండ్లలో కిషన్‌రెడ్డి ఆధిక్యం కనబర్చగా కేవలం 3 రౌండ్లలో మాత్రమే కాంగ్రెస్ ఆధిక్యత కనబర్చింది. ఈ నియోజకవర్గం నుంచి కిషన్‌రెడ్డి 41,655 ఓట్ల మెజార్టీని కూడగట్టుకున్నారు. ప్రతి రౌండ్‌లో కూడా ఆయనే ఆధిక్యాన్ని కనబరిచారు. మొత్తం మీద అంబర్‌పేట ఓటర్లు రెండోసారి కూడా కిషన్‌రెడ్డి వైపే మొగ్గు చూపారు.

మూడో సారి మోదీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించనుండటంతో పాటు సికింద్రాబాద్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి జి.కిషన్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంతో అంబర్‌పేటలో బీజేపీ నాయకులు సంబురాలు చేసుకున్నారు. అంబర్‌పేట శ్రీరమణ చౌరస్తాలో నిర్వహించిన సంబురాల్లో పటాకులు కాల్చి స్వీట్లు పంచి పెట్టారు.

- అంబర్‌పేట / గోల్నాక

నింబోలిఅడ్డాలో బీజేపీ సంబురాలు

సికింద్రాబాద్ పార్లమెంట్ నుంచి కిషన్‌రెడ్డి గెలుపొందిన వేళ బీజేపీ నగర ఉపాధ్యక్షుడు కన్నె రమేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో నింబోలిఅడ్డాలో స్వీట్లు పంచారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఉమాదేవి, సుభాష్‌పటేల్, కృష్ణకుమార్, అరవింద్, క్షీర్‌సాగర్, బాల్వీర్, సునీల్, అశోక్ కులకర్ణి, లావణ్య, తార, రమాదేవి, సంతోష్, రవియాదవ్, రాజ్‌కుమార్, వాసు పాల్గొన్నారు.

- కాచిగూడ

బీజేపీ విజయంతో పార్టీ అడిక్‌మెట్ డివిజన్ నాయకులు రాంనగర్ గుండు చౌరస్తాలో సంబురాలు నిర్వహించారు. సికింద్రాబాద్ ఎంపీగా రెండోసారి కిషన్‌రెడ్డి విజయం సాధించడంతో బీజేపీ నాయకులు మిఠాయిలు పంచారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సూర్యనారాయణ శర్మ, రాగటి నరేశ్, కౌండిన్య ప్రసాద్, సుబ్రమణ్యం బాబు, శేషసాయి, సాయికృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

- ముషీరాబాద్

బీజేపీ మూడోసారి విజయం సాధించడంతో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఎంసీ మహేందర్ బాబు ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. బీజేపీ కార్పొరేటర్ జి. రచనశ్రీ, మాజీ కార్పొరేటర్ టి. రవీందర్, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంది శ్రీనివాస్ యాదవ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు వెంకటేశ్ పాల్గొన్నారు.

- కవాడిగూడ

సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలోని ముషీరాబాద్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి జి. కిషన్ రెడ్డికి మెజార్టీ రావడంతో ఏవీ కళాశాల కౌంటింగ్ కేంద్రం ప్రాంగణంలో బీజేపీ నాయకులు బీజేపీ రాష్ట్ర నాయకులు జి. వెంకటేశ్, భరత్ గౌడ్, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్ యాదవ్, ముషీరాబాద్ బీజేపీ కన్వీనర్ రమేశ్‌రామ్ స్వీట్లు పంచుకొని సంబురాలు జరుపుకున్నారు.

- కవాడిగూడ